

ఇసుకను తెగ తోడేస్తున్నారు!

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 20 డిసెంబరు , 2025 | పేజీలు : 06

# కొలువుదీరనున్న కొత్త సర్పంచ్‌లు




### 22న ప్రమాణ స్వీకారం
### ఆరోజే బాధ్యతలు స్వీకరించనున్న సర్పంచ్, వార్డు సభ్యులు
### నాటి నుంచి ఐదేళ్ల పదవీకాలం...
### పల్లెప్రగతిపై ప్రజల్లో బోలెడాశలు...

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల ఘట్టం పూర్తవడంతో నూతన సర్పంచ్లకు పదవీ బాధ్యతలు అప్పగించనున్నారు. ఈనెల 22న పంచాయతీ పాలక వర్గాలు ప్రమాణ స్వీకారం చేయనున్నాయి. సుదీర్ఘ కాలం తర్వాత కొత్త పాలక మండళ్లు కొలువుదీరనున్నాయి. కేంద్రం నిధులకు ధోకా లేకుండా పోతుంది. దీంతో పల్లెలు ప్రగతి బాట పట్టనున్నాయి. ఇప్పటి వరకు నెలకొన్న స్తబ్ధత వీడనున్నది. మూడు విడతల్లో గెలుపొందిన సర్పంచ్లు అందరికీ ఇప్పటికే ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. నూతన సర్పంచ్లు, వార్డు సభ్యుల మొదటి సమావేశం తేదీగా 22ను ప్రకటిస్తూ పీఆర్ఆర్డీ డైరెక్టర్ జి.సృజన ఇప్పటికే నోఫికేషన్ జారీ చేశారు. ఈ సమావేశం తేదీ నుంచి వీరి పదవీకాలం మొదలై ఐదేళ్లపాటు కొనసాగుతుంది. మూడు విడతల్లో గెలుపొందిన సర్పంచ్లు అందరికీ ఒకే తేదీని ప్రకటించింది. కొత్తగా ఏర్పడిన పంచాయతీల్లో తొలి పాలక మండళ్లు ఏర్పడనున్న నేపథ్యంలో సందడి నెలకొంది. కొత్తగా ఎన్నికైన సర్పంచ్లు, ఉప సర్పంచ్లకు త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు.

**అభివృద్ధిపై గంపెడాశ...**

గ్రామాల్లో కొత్త పాలక వర్గాల రాకతో సందడి నెలకొంది. ప్రజల్లో కూడా తమ సమస్యలు తీరుతాయనే విశ్వాసం కన్పిస్తుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంగా స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగిస్తూ వచ్చిన నేపథ్యంలో కొత్త పాలక మండళ్లపై ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. పల్లెలు కూడా అభివృద్ధి పథంలో పయనించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఈ దిశగా సర్కారు ప్రణాళికలు సిద్ధం చేసింది. గ్రామాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించనుంది.

**సర్పంచ్‌ల ప్రధాన బాధ్యతలు....**

గ్రామంలోని ప్రజలకు సురక్షిత నీరు అందించడం పంచాయతీ ప్రధాన కర్తవ్యం. అనేక వ్యాధులకు కలుషిత నీరే ప్రధాన కారణంగా ఉంటుంది. ప్రతి గడపకు సురక్షితమైన నీరందించేలా కృషి చేయాలి. మిషన్ భగీరథ బ్యాంకుల శుభ్రం, పైప్ లైన్ లీకేజీ వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. అందుకు చెత్త నిర్వహణతో పాటు డ్రైనేజీల్లో మురుగు సజావుగా సాగేలా చూడాలి. గ్రామాల్లో అందరికీ ఏదో ఓ రకంగా ఉపాధి లభించేలా ప్రయత్నించాలి. ఇందుకోసం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం సమన్వయం చేసుకోవాలి. విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ అందుబాటులో ఉన్న విద్యా వంతులను పరిశీలించాలి. లేని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేయాలి. పల్లెల్లోనే విద్యార్థులకు శారీరక శ్రమకు క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలి. గ్రామంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా చూడాలి. అంటు వ్యాదులు ప్రబలకుండా ముందస్తు చర్యలు, ప్రజలకు ప్రాథమిక వైద్యం అందెటట్లు ఏర్పాట్లు చేయాలి. ప్రతీ నెల గ్రామ పంచాయతీ సమావేశం, రెండు నెలలకోసారి తప్పనిసరిగా గ్రామసభ నిర్వహించాలి. ప్రజా సమస్యలు అందులో విస్తృతంగా చర్చించాలి.

**గ్రామాభివృద్ధే లక్ష్యం..**

గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థలు, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమైనది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను సక్రమంగా వినియోగించడంతో పాటు, అవసరమైన చోట ఎమ్మెల్యేలు, ఎంపీల సహకారంతో అదనపు బడ్జెట్‌ను తీసుకురావడంలో చురుకుదనం చూపాల్సి ఉంటుంది. ప్రభుత్వ నిధులు గ్రామ ప్రజల కనీస అవసరాలను తీర్చేలా ఖర్చు చేయడమే కాకుండా, దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని మేధావులు సూచిస్తున్నారు.

**అవినీతి లేని పాలనపై ప్రజల విశ్వాసం...**

ఎన్నో ఆశలతో ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కొత్త సర్పంచుల ముందున్న అతి పెద్ద సవాల్. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పారదర్శక పాలన అందించినప్పుడే ప్రజల మెప్పు పొందగలరు. ప్రతి రూపాయి గ్రామ అభివృద్ధికే ఖర్చు చేయాలన్న సంకల్పంతో ముందుకెళ్లినప్పుడే నిజమైన ప్రజాప్రతినిధులుగా గుర్తింపు దక్కుతుంది.

**కొత్త సర్పంచులకు ప్రజల ఆశీస్సులు...**

జిల్లా గ్రామ రాజకీయాల్లో వచ్చిన ఈ మార్పు గ్రామాభివృద్ధికి మేలు కలిగించేలా ఉండాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్త సర్పంచుల పాలన గ్రామాలకు సుభిక్షం తీసుకురావాలని, ప్రజలకు చేరువైన పాలనతో జిల్లాకు ఆదర్శంగా నిలవాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. కొత్త నాయకత్వానికి ఇది ఒక గొప్ప అవకాశం. అదే సమయంలో చరిత్రను మార్చే బాధ్యత కూడా ఎక్కువే అంటున్నారు.

## రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ ఎన్నిక సక్రమంగా జరగలేదు

### ఉసర్పంచ్ ప్రమాణ స్వీకారం ఆపాలని వార్డు మెంబర్లు డిమాండ్
### ఆర్ఒపై చర్యలు తీసుకోవాలి ఇసి, జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం శూన్యం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో గెలుపొందిన వార్డ్ మెంబర్‌గా గెలిచినట్లు సంతకం చేయనని చెప్పి ఉప సర్పంచ్ ఎన్నుకునే పేపర్ మీద ఆర్ఓ చెయ్యి అడ్డు పెట్టి మోసపూరీతంగా సంతకం పెట్టించిన ఆర్ఓపై చర్యలు తీసుకోవాలని (8)మంది వార్డు మెంబర్లు డిమాండ్ చేస్తున్నారు.మోసపురీతంగా జరిగిన ఈ ఉప సర్పంచ్ ఎన్నికను రద్దు చేసి,అందరి వార్డు మెంబర్స్ సమక్షంలో ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించాలని అధికారులను కోరుతున్నారు.రాంరెడ్డిపల్లి గ్రామపంచాయితి సాధారణ ఎన్నికలలో గెలుపొందిన వార్డు సభ్యులము ఈనెల11 రోజున జరిగిన,వార్డు మెంబర్స్, సర్పంచ్ ఎన్నికల్లో,10 మంది వార్డు సభ్యులు గెలుపొందారు. అందులో 8 మంది వార్డు సభ్యులమైన మేము మా సపోర్ట్ లేకుండా1వ వార్డుకుచెందిన పొగాకు పెద్ద సైదులును ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు.ఈ విషయంపై 15న చండూరు ఆర్‌డిఓ కు,16నజిల్లా కలెక్టర్,17నహైదరాబాద్ ఎన్నికల కమిషన్‌లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. కానీ ఎలాంటి స్పందన లేదు.ఆర్ఓ అధికారి వార్డు మెంబర్లుగా గుర్తించాలని చెబుతూ మా సంతకాలను తీసుకున్నారు.మేము వార్డు మెంబర్ గా గెలిచినా సభ్యునికి సంబధించిన దానికి మాత్రమే సంతకం చేస్తున్నాము.ఆర్ఓ అధికారి మేము సంతకాలు,చేసే క్రమంలో ఉప సర్పంచ్ తీర్మాన పేపర్ పై చదువడానికి వీలు లేకుండా చెయ్యి అడ్డం పెట్టి తొందరగా సంతకాలు పెట్టండి లేట్ అయితుంది అని చెప్పి మా సంతకాలను వార్డ్ మెంబర్ గా గెలిచినట్లు కాకుండా,ఉప సర్పంచ్గా ఎన్నికున్న అభ్యర్థికి మద్దత్తు ఇస్తున్నట్టు గా మోసపురితంగా కుట్ర చేసి మా సంతకాలను దుర్వినియోగం చేశారు. 2వ వార్డ్ మెంబర్ డబ్బు యాదయ్య,3వ పగిళ్ల యాదమ్మ,4వ నాగిళ్ల అంజమ్మ,5వ కొత్త లింగస్వామి,7వ పగిళ్ల దవలమ్మ,8వ లపంగి మహేందర్,9వ ఎరుకల నిరంజన్ గౌడ్,10వ వల్లపు హైమా ఆరోపిస్తున్నారు.

## పోచంపల్లి చేనేత ఇక్కత్ వస్త్రాలకు ప్రత్యామ్నాయం లేదు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి చేనేత ఇక్కత్ వస్త్రాలకు ప్రత్యామ్నాయం లేదనీ దాని స్థానాన్ని ఏది భర్తీ చేయలేదని 15 రాష్ట్రాలకు చెందిన 25 మంది పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ల కుటుంబ సభ్యులు బంధువులు కొనియాడారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిప్యూటీ సెక్రటరీ సరిత ఆధ్వర్యంలో పోచంపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా టూరిజం పార్క్, చేనేత కార్మికుల గృహాలు, చేనేత సహకార సంఘాలలో వస్త్రాల తయారీ విధానం ఎగుమతులు విధానాన్ని పరిశీలించారు. అనంతరం చీరలు కొనుగోలు చేశారు. సెక్రెటరీటు ప్రెసిడెంట్ దీప్తి ఉమాశంకర్ ఐఏఎస్‌తో కలిసి పోచంపల్లి చేనేత చీరల సందర్శన టూరిజం పార్క్ చేనేత సహకార సంఘంలో చీరల తయారీ వస్త్ర కొనుగోలు ఆమె తిలకించారు. వీరికి మార్గదర్శకంగా జిల్లా చేనేత సహాయ సంచాలకులు ఏ.శ్రీనివాస్, వీరితోపాటు తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వై వెంకట్ రెడ్డి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు భారత వాసుదేవ్, చైర్మన్ తడక రమేష్, టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్, ప్రధాన కార్యదర్శి ముస్కూరి నరసింహ, సహకార సంఘ డైరెక్టర్ గంజి అంజయ్య తదితరులు ఉన్నారు.



## ఆదర్శప్రాయుడు అక్కిరాజు వెంకట్రావ్

**ప్రజాపక్షం/కోదాడ :**వెంకట్రావ్ మృతి కోదాడ పబ్లిక్ క్లబ్‌కు తీరని లోటని, క్లబ్ అభివృద్ధిలో వారి సేవలు చిరస్మరణీయమని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గాయం పట్టాభిరెడ్డి, బొల్లు రాంబాబులు అన్నారు. శుక్రవారం పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన క్లబ్ సభ్యులు వెంకట్రావ్ సంతాప సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ చింతలపాటి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఓరుగంటి రవి, మేకల వెంకట్రావ్, హరిబాబు, చింతలపాటి శ్రీను, పోటు రంగారావు, వేనేపల్లి శ్రీనివాసరావు, ప్రజాచైతన్యవేదిక అధ్యక్షులు రాయపూడి వెంకటేశ్వరావు(చిన్ని) పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలను విడుదల చేయాలి




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్ధన్, బిసి రాజ్యాధికార సమితి నల్గొండ జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరిల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు చదివిన కళాశాలలో విద్యా సంవత్సరం అయిపోయిన తమ ధృవీకరణ పత్రాలను తీసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న రూ.8500కోట్ల ఫీజుల బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మహేష్, పృధ్విరాజ్, మణికంఠ, గోపిచంద్, రవికుమార్, గణేష్, వెంకటాచారి, బత్తుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ యుగేందర్‌రెడ్డికి కుమ్మరులు సన్మానం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ఆశీస్సులతో, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిల మద్దతుతో భారీ మెజార్టీతో అఖండ విజయం సాధించిన సర్పంచ్ యుగేందర్‌రెడ్డిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం (1355/7) నల్గొండ జిల్లా లీగల్ అడ్వైజర్ సిలివేరు శ్రీధర్ ఆధ్వర్యంలో కుమ్మరులు ఆయనను మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలిసి, శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు కోమండ్ల దశరథ, సిలివేరు ఆనందం, సిలివేరు శ్రీనివాస్, బొడ్డుపల్లి ముత్యాలు, బుచ్చయ్య, లక్ష్మయ్య, నాగార్జునవెంకటాచారి, కోమండ్ల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో జరిగిన సిపిఎం జిల్లా, మండల, పట్టణ కార్యదర్శుల సంయుక్త సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టిందన్నారు. వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఎస్‌సి, ఎస్‌టి, బలహీన వర్గాలకు చెందిన 30 కోట్ల మందికి పైగా పేదలకు ఉపాధిని కల్పిస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ నీరుగారుస్తుందని ఆరోపించారు. ఇప్పుడున్న చట్టంలో 90 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉండగా దాన్ని 60 శాతానికి కోడపెడుతూ 40 శాతం నిధులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని బిల్లులో పేర్కొన్నారని అన్నారు. రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, కొలిశెట్టి యాదగిరిరావు, నాగారపు పాండు, శేఖర్ రావు, సైదులు, గోపి, ఏకలక్ష్మి పాల్గొన్నారు.

## నూతన ఆంగ్ల సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** శ్రీవిఘ్నేశ్వరుని మానస పుత్రిక శ్రీసంతోషిమాత అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట జిల్లా ప్రజలందరికి నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా అన్ని శుభాలు కలుగాలని శ్రీసంతోషిమాత దేవాలంయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్, కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషిమాత దేవాలయం అన్నదాన హాల్‌లో సూర్యాపేటకు చెందిన మణిముఖుర గోల్డ్ షాప్ సహకారంతో నూతన ఆంగ్ల సంవత్సరం 2026 క్యాలెండర్‌ను కమిటి సభ్యులు, భక్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీసంతోషిమాత అమ్మవారు ప్రతి ఇంట్లో కొలువై ఉండాలని కోరుతూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రింట్ చేయించి భక్తులకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. నూక వెంకటేశం గుప్తా, పబ్బా ప్రకాశరావు, కొత్త మల్లికార్జున్, యామా వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, ముదిరెడ్డి లింగారెడ్డి, బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

## మాపై తప్పడు ఆరోపణలు సరైంది కాదు



**ప్రజాపక్షం/మోతె :** తప్పుడు ఆరోపణలు చేసి పార్టీ నుంచి సస్పెండ్ చేయడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కారింగుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల్లో అపజయం పాలైన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి నాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామ పార్టీ సభ్యులకు గాని, మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులకు గాని, గ్రామ మాజీ ఎంపిటిసికి గాని ఎలాంటి సంబంధంలేదని తేల్చి చెప్పారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వారిలో మాజీ ఎంపిటిసి బానోత్ మధు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బొర్రాజు రాములు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కె సైదా, మహిళా సమితి అధ్యక్షులు మద్ది శాంతమ్మ, ఆటో యూనియన్ అధ్యక్షులు పాలకూరి శ్రీనివాస్, గ్రామ కార్యకర్తలు ఉన్నారు.

## జి చెన్నారం ఉపసర్పంచ్ ఎన్నిక తీవ్ర ఉద్రిక్తత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మండలంలోని జి.చెన్నారం గ్రామంలో ఉపసర్పంచ్ ఎన్నిక తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.ఉపసర్పంచ్ పదవి కోసం పార్టీల మధ్య పోటాపోటీ నెలకొనడంతో గ్రామంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.గ్రామంలో మొత్తం 8 వార్డులు ఉండగా,వార్డు సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నాలుగు, బిఆర్ఎస్ బిజెపి కూటమికి నాలుగు వార్డులు ఏకగ్రీవంగా దక్కాయి.సర్పంచ్‌ను యునానిమస్‌గా ఎంపిక చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేసినప్పటికీ అవి ఫలించలేదు. సర్పంచ్‌గా టిఆర్ఎస్ అభ్యర్థి గుర్రం సాంబయ్య గెలుపొందారు. ఈ క్రమంలో ఉపసర్పంచ్ పదవిని దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలకు పాల్పడిందని బీజేపీ నేతలు ఆరోపించారు. బీజేపీ నుంచి గెలిచిన వార్డు సభ్యురాలు ఉప్పు నూకల చంద్రకళను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి బలవంతంగా కాంగ్రెస్ కండువా మార్చారని ఫిర్యాదు చేశారు.ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ దృష్టికి స్థానిక నేతలు తీసుకెళ్లారు. అనంతరం ఆయన గ్రామానికి చేరుకుని వార్డు సభ్యులతో మాట్లాడగా, తనపై బలవంతపు కండువా మార్పు జరిగిందని చంద్రకళ స్పష్టం చేశారు. తాను బీజేపీ తరపున గెలిచినందున బీజేపీ ఉపసర్పంచ్‌గా కొనసాగుతానని ప్రకటించారు. తిరిగి పిల్లి రామరాజు యాదవ్ ఉప్పునూకల చంద్రకళను బిజెపి కండువాతో సత్కరించారు. ఈ ఘటనలో దౌర్జన్యానికి పాల్పడ్డ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఉప్పు నూకల వెంకన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, ముఖ్యంగా పిల్లి రామరాజు యాదవ్ డిమాండ్ చేశారు.

## 21న జాతీయ మెగా లోక్‌అదాలత్

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఈనెల 21న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్నకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, వైవాహిక జీవితం, కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోవదన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని సూచించారు.

## టిఎస్‌యుటిఎఫ్ సమావేశాలను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఈనెల 21న వలిగొండలో జరగనున్న టీఎస్‌యుటీఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని మునిపంపుల జడ్పీహైస్కూల్‌లో ఆహ్వానపత్రాలు ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. సమావేశాలకు రాష్ట్ర నాయకులు రానున్నారని, విలువైన విషయాలను తెలియచేస్తారని అన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అందరం కలిసి ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కావునా ఉపాధ్యాయులంతా జిల్లా విస్తృత స్థాయి సమావేశాలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కోశాధికారి కర్నె త్రివేనిప్రసాద్, ఉపాధ్యాయులు రేవతి, ఎ.మంజుల, తిరుమలరెడ్డి, వెంకటేశ్వర్లు, మనోహర్, మంజుల, అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు...



**ప్రజాపక్షం/కోదాడ:** మున్నూరు కాపుకులస్తులు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పూటం పురుషోత్తమరావు పటేల్ అన్నారు. శుక్రవారం ఆయన అధ్యక్షుడి హోదాలో తొలిసారిగి కోదాడ పట్టణానికి తరలి వచ్చిన సందర్భంగా కాపు సంఘ నాయకులు ఆయనను పూలమాలలు, శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపులు సమాజసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్ట జగన్ మోహన్‌రావు, రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఆవుల రామారావు, కార్యదర్శి ఇందూరి తిరుపతి పటేల్, నాయకులు పాలేటి రామారావు, మాజీ జడ్పీటీసీ కోలా ఉపేందర్, సన్నీరు మురళి, మాజీ ఎంపీపీ బండ్ల కోటయ్య, పోరా వెంకటేశ్వర్లు, కస్తూరి రాములు, ఆవుల రంగారావు, పసపులేటి నరసింహారావు, వి. వీరాంజనేయులు, పొట్ట కిరణ్, భూతం రవిలు పాల్గొన్నారు.

## ఎస్ఐఎంఎస్‌లో తేజ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/కోదాడ:** హైద్రాబాద్ వారు నిర్వహించిన ఓలంపియాడ్ మ్యాథ్స్, సైన్స్ పరీక్షలో పట్టనానికి చెందిన తేజ విద్యార్థులు మొదటి రౌండ్ విజయం సాధించి రెండవ రౌండుకు ఎంపికైన్నట్లు ప్రిన్సిపాల్ రామారావు శుక్రవారం తెలిపారు. ఎంపికై విద్యార్థులు డి.యశ్వంత్, ఉజ్వల, బి.సాయికార్తికేయ, ఎస్.గౌతమి, హర్షిత, నందన సాయి, హర్షిణిలకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



## కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/మునగాల :** ఈనెల 21న జరగనున్న జాతీయ మెగా లోక్అదాలత్ను కక్షిదారులు సద్విని యోగం చేసుకోవాలని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జాతీయ మెగా లోక్అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందన్నారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులను పరిష్కరించుకో వాలని సూచించారు. కక్షలు పెంచుకొని కోర్టుల చు ట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/అర్వపల్లి :** అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని మండల తహశీల్దార్ బి శ్రీకాంత్ హెచ్చరించారు. మూసీ వాగు నుండి ఇంది రమ్మ ఇండ్లకు ఇసుక రవాణా నిర్వహిస్తున్న ట్రాక్టర్లను ఆపి ఎక్కడికి రవాణా చేస్తున్నారని ఇసుక రవాణాకు పర్మిషన్ ఉందా లేదా అని వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా నిర్వహిస్తే ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లపై, ఓనర్లపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ అనుమతుల ప్రకారం రవాణా నిర్వహించాలన్నారు.

## కుష్టువ్యాధిపై సర్వే కార్యక్రమం



**ప్రజాపక్షం/అర్వపల్లి :** జాతీయ కుష్టువ్యాధి సర్వే కార్యక్రమంలో భాగంగా కాసర్లపహాడ్ గ్రామ పంచా యితీ పరిధిలోని పడమటి తండ యందు సర్వే కార్యక్ర మాన్ని నిర్వహించారు. అనుమానిత వ్యాధిగ్రస్తులను డిప్యూటి పారమెడికల్ ఆఫీసర్ సురేష్ కుమార్ ఇంటిం టికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు ఇంటింటికి వచ్చినప్పు డు ప్రజలు వారికి సహకరించాలని కోరారు. సామా జిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, హెల్త్ సూపర్ వైజర్ లలిత, ల్యాబ్ టెక్నిషియన్ చొక్కయ్య, ఆశ కార్యకర్త శాంతకుమారి పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం అరూర్ గ్రామం గురువారం అనరోగ్య కారణాల వల్ల పటం వెంకటయ్య మరణించారు. పటం వెంకటయ్య కుటుం బానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ రూ.5000 ఆర్థిక సాయం డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో అరూర్ గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నర సింహ, వార్డ్ మెంబెర్స్ రేఖ మచ్చగిరి పాల్గొన్నారు.



## ప్రత్యేక రక్షణ దళానికి జీవన రక్షణ శిక్షణ




**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి భద్రతలో కీలకంగా వ్యవ హరిస్తున్న ప్రత్యేక రక్షణ దళ సిబ్బందికి శుక్రవారం సిపిఆర్,ప్రథమ చికిత్సలపై అవగాహన కల్పించే ప్రత్యేక శిక్షణ ఈ కార్యక్రమం నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెం డెంట్ డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రష్మీ సిపిఆర్ విధానాన్ని ఎప్పుడు చేయాలి,ఎలా చేయాలి,ఏ పరిస్థితుల్లో చేయకూడదనే అంశాలను ప్రత్యేక రక్షణ దళ సిబ్బందికి ప్రాయోగి కంగా వివరించారు.గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితులలో సకాలంలో సిపిఆర్ అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు సర్కిల్ కార్యాలయ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ ,ల్యాబ్ టెక్నీషియన్లు అంజయ్య, వీరబాబు,రాజు,ఎస్పిఎఫ్ ఎస్ఐ వెంకటే శ్వర్లు,ఏఎస్ఐలు మహమూద్,కె.ఆర్. రెడ్డి,అంబూ చౌహాన్,శ్రీనివాసరావు,సాగర్ జెన్కో,డ్యాం భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ అభ్యర్థి ఓటమికి కారణమైన ఇద్దరు సస్పెండ్



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలో ఈ నెల 11న జరిగిన మేద్చందాపురం గ్రామ పంచాయితీ ఎన్ని కలో బిఆర్ఎస్ అభ్యర్థి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఓటమికి కారణమైన ఇద్దరూ వ్యక్తులను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రకటించారు. బిఆర్ఎస్ బలపరిచిన మేటి చందాపురం సర్పంచి అభ్యర్థి ఏరు కొండ అబ్బయ్య ఓటమికి కారణమైన మాజీ సర్పంచ్ చెరుకు లింగం గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు అయిత గోని అశోకులను,పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయకుండా వ్యతిరేకంగా పని చేసినం దుకు 16న గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయ కుల,కార్యకర్తల సమావేశంలో వారిరువురిని పార్టీ నుండి బహిష్కరించాలని గ్రామ శాఖలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. గ్రామ శాఖ తీర్మానం మేరకే వారిని పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్లకు సన్మానం




**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల నూతన సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య భార్గవి, ఉప సర్పంచ్ ఆవుల సాయిప్రసాద్ లకు శుక్రవారం టెంపుల్ సిటి కాలనీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షుల తెలిపారు. ఈ సందర్భంగా టెంపుల్ సిటి కాలనీ సభ్యులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పరిపాలన సాగించి, గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళి, రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా గుండాలను తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు గిరికాతుల శ్రీనివాస్, ఆవుల సురేందర్, ఆవుల శ్రీని వాస్, సూదగాని బాలకృష్ణ, ఉమేష్, శ్రీనివాస్, బిక్ష పతి, శ్రీహరి, రామచంద్రు, సాయితేజ, శివకుమార్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అన్నారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** సర్పంచ్ ఎన్నికల ముందు ప్రజలు ఆశీర్వదించి తనని గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తాను గ్రామ ప్రజలకు మాట ఇచ్చానని దాన్ని నెరవేర్చేందుకు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని మండల పరిధిలోని అన్నారం గ్రామ నూతన సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్ర వారం విలేకరులతో మాట్లాడుతూ తాను నూతన నంగా ఎన్నికై సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేయక ముందే ప్రజలకు వాగ్దానం చేసిన మేరకు గ్రామా భివృద్ధిపై దృష్టి పెట్టానని అందుకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావే శంలో ఉపసర్పంచ్ వెలిశాల సరిత, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కంకణ బద్ధులు కావాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గ్రామాల అభివృద్ధికి నూతనంగా గెలిచిన సర్పంచ్లు, వార్డు సభ్యులు కంకణబద్ధులు కావాలని ఎమ్మెల్సీ కెతావత్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ తరుపున గెలిచిన సర్పంచ్లు ఎమ్మెల్సీ కెతావత్ శంకర్నాయక్ను మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్లను ఎమ్మెల్సీ శంకర్నాయక్ శాలువాలు, పూలమాల లతో సన్మానించారు. అదేవిధంగా పోటీచేసి ఓడిపో యిన సర్పంచ్ అభ్యర్థులకు ధైర్యం చెప్పారు. గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.






## ట్రెనీ మున్సిపల్ కమిషనర్లకు క్షేత్రస్థాయి అవగాహన

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీ వల గ్రూప్1 ద్వారా మునిసిపల్ కమీషనర్లుగా నియమింపబడిన పాల్వాయి రాకేశ్ రెడ్డి, పి.వెంకటేష్లను మునిసిపల్ కార్యకలాపా లపై అవగాహన కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ట్రైనీలను కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్ పోచం పల్లి పురపాలక సంఘ కార్యాలయంనకు నియమించినట్లు తెలి పారు. 10 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గత మూడు రోజులుగా మునిసిపల్ కార్యాలయం యందు వివిధ అంశముల పై క్షేత్రస్తాయిలోని సమస్యలను, ఇతర ముఖ్యమైన విషయములపై మునిసిపల్ కమీషనర్ వివరిస్తూ అవగాహన కల్పించారు.

## లోక్ అదాలత్ను సద్వినియోగం

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ కోర్టు ఆవరణలో ఈనెల 21న నిర్వ హిస్తున్న జాతీయ మోగా లోక్ అదాలత్ను కక్షిదారులు సద్విని యోగం చేసుకోవాలని కోదాడ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోర్టులో పెండిం గ్లో ఉన్న పలు కేసుల పరిష్కారాం కోసం న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశానికి సంబందింత వ్యక్తులు సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. జాతీయ లోక్ అధాలత్లో కేసులోని ఇరువైపుల వారి సమ్మతితో క్రిమినల్, కంపౌండబుల్, సివిల్, ఆస్తివిభజన, వైవాహిక జీవితం, కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, చెక్ బౌన్స్, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం వంటి కేసులు పరిష్క రించుకోచ్చని తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్తో ప్లైవుడ్ కంపెనీ దగ్ధం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ప్లైవుడ్ కంపెనీ దగ్ధమైన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని నారాయణగిరి సమీపంలో చోటు చేసుకుంది. భారత్ ఆగ్రో టెక్ కంపెనీ పేరుతో తయారుచేస్తున్న ప్లైవుడ్ కంపెనీలో శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్ అవాంత రాల వల్ల తలెత్తిన సమస్య కారణంగా మంటలు చెలరేగి కంపెనీలో ఉన్న ప్లైవుడ్ మెటీరియల్ ఇతర సామాగ్రి పూర్తిగా కాలి బూడిద అయిపోయిందని కంపెనీ యజమాన్యం హర్షద్ పటేల్ తెలిపారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన బయలుదేరి సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి పరిస్థి తిని అదుపులోకి తీసుకువచ్చి జరిగిన నష్టాన్ని అధికారులతో కలిసి అంచనా వేశారు. ఈ మేరకు అధికారులు పూర్తి నివేదికను జరిగిన నష్టాన్ని లెక్కించి నివేదికన సమర్పిస్తామని తెలిపారు.

## ప్రజాతీర్పుకు పట్టాభిషేకం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని మల్కాపూర్లో ఇటీవల జరిగిన ఎన్నికలలో ప్రజాతీర్పుకు పట్టాభిషేకంగా భావిస్తు న్నానని నూతన సర్పంచ్, ప్రజల మనిషి సోన్నాయిల రఘు భావో ద్వేగాలతో రాజకీయాలకు అతీతంగా ఆశీర్వదించిన గ్రామ ప్రజ లకు, యువకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆశీర్వాదంతో ఎన్నికల బరిలో దిగి మల్కాపూర్ సర్పంచిగా విజయం సాధించడం తన జీవితంలో మరిచిపోలేని సంతోషకరమైన విషయమన్నారు.







## ఉప సర్పంచ్‌ల ఎన్నిక

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి గ్రామాలలో వాయిదా పడ్డ ఉపసర్పంచ్ ఎన్నికను అధికారులు శుక్రవారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు రెండు గ్రామాలలో ఉప సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. పెద్దకాపర్తి గ్రామంలో 5వ వార్డు సభ్యులు ఓర్సు సైదులు, గుండ్రాంపల్లి గ్రామంలో 12వ వార్డు సభ్యులు ఆకుల కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన ఉపసర్పంచ్‌లను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డిలు అభినందించారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;**



తమపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని బుధవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన కావటి వెంకటేష్, గౌరికుంట తండా సర్పంచ్ రమావత్ దీప్‌లాల్ నాయక్‌లు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి తొలిసారి సర్పంచ్‌గా గెలిపించినందుకు కావటి వెంకటేష్, రెండవ సారి సర్పంచ్‌గా గెలిపించినందుకు రమావత్ దీప్‌లాల్ నాయక్‌లు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేశ్యతండా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;**



బుధవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల పరిధిలోని కేశ్యతండా గ్రామ సర్పంచ్‌గా రమావత్ రాజు నాయక్ గెలుపొందాడు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ఆశీస్సులతో, మండలాన్ని అభివృద్ధి చేస్తున్న మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిల సహకారంతో తన భార్య రమావత్ రాణి గతంలో ఎంపిటిసిగా ఉండి కొల్‌ముంతల్‌పహాడ్ ఎంపిటిసి పరిధిలో వివిధ అభివృద్ధి పనులు ఎన్నో చేసిందని అన్నారు.

## మైనంపల్లి సర్పంచ్‌గా ఎన్నికైన రాంసింగ్ నాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ;**



దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ సర్పంచ్‌గా యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్‌ఏ బాలునాయక్ ప్రధాన అనుచరుడు కొర్ర రాంసింగ్‌నాయక్ తన సమీప అభ్యర్థి దేవిపై 37 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. యువజన కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషించిన రాంసింగ్ అనేక పోరాటాలు చేశారు. ఎంఎల్‌ఏ బాలునాయక్ ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.

## జాతీయ ఫుట్‌బాల్ క్రీడల్లో గురుకుల విద్యార్థులు

**ప్రజాపక్షం/నందికొండ:** మహాత్మా గాంధీ యూనివర్సిటీలో శుక్రవారం జాతీయస్థాయి ఫుట్‌బాల్ ఎంపికల్లో నాగార్జునసాగర్ బీసీ గురుకుల డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు సాయి గణేష్, అఖిల్ ఎంపికయ్యారు. ఈ ఎంపికల ద్వారా వారు తెలంగాణ రాష్ట్రం తరపున త్వరలో గచ్చిబౌలి,హైదరాబాద్‌లో నిర్వహించను జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. పోటీల తేదీల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషమని, ఇది యువతకు స్ఫూర్తినిస్తుందని కళాశాల అధ్యాపక వర్గం పేర్కొంది. చదువుతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించేందుకు కళాశాల అందిస్తున్న ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమని



వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు సాయి గణేష్, అఖిల్‌లను అభినందిస్తూ, జాతీయ స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చి గురుకుల కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## ప్రజల మనిషికి పట్టం కట్టిన తవక్లాపూర్ ప్రజలు

**ప్రజాపక్షం/డిండి;** అధికారం లేకున్నా పుట్టిన గడ్డకు, సొంతూరి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పట్టు వదలని విక్రమార్కుడిలా గ్రామ ప్రజలకు ఏ ఆపదొచ్చిన తానున్నానని, తనకున్న సంపాదనలో నిత్యం ప్రజల కష్టాల్లో పాలు పంచుకునే ప్రజల మనిషి పొన్నగంటి కృష్ణయ్యకు తవక్లాపూర్ ప్రజలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పట్టం కట్టారు. బిఆర్‌ఎస్ తరుపున సర్పంచ్‌గా పోటీలో ఉన్న కృష్ణయ్యను 233 ఓట్లతో గెలిపించి విజయదుందుబి మోగించారు. కృష్ణయ్యతో పాటు బిఆర్‌ఎస్‌కు చెందిన 10 మంది వార్డు సభ్యులను గెలిపించి తవక్లాపూర్ ప్రజలు చరిత్ర సృష్టించారు.



## నార్కట్ పల్లి గ్రామ ఉపసర్పంచ్‌గా శిరీష

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** ఈ నెల 11 న జరిగిన స్థానిక ఎన్నికల్లో ఉపసర్పంచ్ ఎన్నికను వాయిదా వేస్తూ శుక్రవారం రోజున ఎన్నికను నిర్వహించారు.మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉపసర్పంచ్ ఎన్నికకు ఎన్నికల అధికారి,ఎంపీఓ సుధాకర్ ఆధ్వర్యంలో వార్డు మెంబర్ల కోరం ఏర్పాటు చేశారు.14 వ వార్డు సభ్యురాలుగా ఎన్నికైన సామ శిరీష ప్రవీణ్ రెడ్డి ను ప్రతిపాదిస్తూ 7 గురు సభ్యులు చేతులు ఎత్తారు. ఉప సర్పంచ్ ఎన్నికకు 14 మంది లో 12 మంది హాజరు కాగా వీరిలో 7 గురు శిరీషరెడ్డి ని ప్రతి పాందించగా ఉపసర్పంచ్ పదవి పోటీలో ఉన్న మట్టిపల్లి శ్రీనివాస్ కు సరిపడా కోరం లేకపోవడం తో ఎన్నికల నియమావలి ప్రకారం 14 వ వార్డు సభ్యురాలు శిరీష రెడ్డి ని ఉప సర్పంచ్ గా నియమించినట్లు ఎన్నికల అధికారి సుధాకర్ తెలిపారు.దీంతో ఉప సర్పంచ్ ఎన్నిక ఉత్కంఠకు తెర పడింది.



## కాలువపై వంతెన నిర్మించాలి

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామంలో బ్రాహ్మణవెల్లంల ఉదయ సముద్రం రిజర్వాయర్ నుండి వివిధ గ్రామాల రైతులకు నీరందించేందుకు దారిని తవ్వి కాలువను నిర్మించడం ద్వారా గ్రామ ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని బిజెపి నాయకులు కాసోజు శంకరాచారి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన రోడ్డుకు అడ్డంగా తవ్విన కాలువ ప్రాంతాన్ని ఆయన పలువురు నాయకులతో కలిసి పరిశీలించారు. నేరడ నుండి గాదిరెడ్డి పల్లె మీదుగా 65వ నెంబర్ జాతీయ రహదారికి చేరుకోవాలంటే కేవలం 3 కిలోమీటర్ల దూరం మాత్రమే



ఉంటుందని, కాలువ కోసం రోడ్డు తవ్వి వదిలేయడం కారణంగా సుమారు 5కిలోమీటర్లు చుట్టు తిరిగి వెళ్ళాల్సి వస్తుందన్నారు. వెంటనే జిల్లా మంత్రులు ఈ విషయంపై దృష్టి సారించి కాలువపై రాకపోకల జరిగేలా వంతెన నిర్మాణం చేపట్టాలని శంకరచారి డిమాండ్ చేశారు.

## వావిలికోల్ సర్పంచ్ రజిత జంగారెడ్డికి సన్మానం

**ప్రజాపక్షం/డిండి;** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా 727 ఓట్ల మెజార్టీతో విజయ దుందుభీ మోగించడంతో శుక్రవారం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ తన స్వగృహంలో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో సరికొత్త రికార్డు నెలకొల్పిన రజిత జంగారెడ్డిలకు ఎంఎల్‌ఏ బాలునాయక్ మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.



## గోనకోల్ సర్పంచ్‌గా రాజేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని గోనకోల్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన కొసిరెడ్డి రాజేందర్‌రెడ్డి ప్రత్యర్థిపై 132 ఓట్ల మెజార్టీతో గెలుపొంది విజయ దుందుబి మోగించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్‌గా గెలిపించి గోనకోల్ గ్రామ పంచాయతీ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గోనకోల్ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.



## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కిడ్జి మౌంట్ లిటెరా జీ స్కూల్ విద్యార్థుల ఘన విజయం



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ కిడ్జి మౌంట్ లిటెరా జీ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరును తీసుకొచ్చారు. ఈనెల 14న హైదరాబాద్‌లోని కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిపిలో దేశ వ్యాప్తంగా వందలాది మంది పోటీపడగా పాఠశాల నుండి పాల్గొన్న ఏడుగురు విద్యార్థులు విజయాన్ని నమోదు చేశారు. ఈపోటీల్లో ఐదుగురు విద్యార్థులు స్వర్ణ పతకాలు, ఒక విద్యార్థికి రజిత పతకం, మరో విద్యార్థికి కాంస్య పతకం సాధించారు. శుక్రవారం విజయం సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ అష్రఫ్ అచారత్ అభినందించి బహుమతులు అందజేశారు.

## సర్పంచ్ భరత్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో నార్కట్ పల్లి సర్పంచ్‌గా గెలుపొందిన జేరిపోతుల భరత్ ను ఘనంగా సన్మానం చేశారు. శుక్రవారం పట్టణంలోని కుమ్మరి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సన్మానం కార్యక్రమంలో కుమ్మర కులస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు రాధారపు బిక్షపతి,జిల్లా కమిటీ సభ్యులు రాధారపు రమేష్,మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మీడిదొడ్డి రాజు,మాసంపల్లి సైదులు,పట్టణ శాఖ అధ్యక్ష,కార్యదర్శులు రాధారపు దేవయ్య,రాజు,శిరీష కుమారులు పాల్గొన్నారు.

## కట్టకొమ్ము తండా సర్పంచ్‌గా నేనావత్ జ్యోతిపాండునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మండలం కట్టకొమ్ముతండా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ జ్యోతి పాండునాయక్ 35 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కట్టకొమ్ముతండా గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసేందుకు దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ సహకారంతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇంతటి విజయాన్ని అందించిన కట్టకొమ్ముతండా ప్రజల రుణం తీర్చుకోలేనిదని ఈసందర్భంగా గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.



# అప్రమత్తతతో సైబర్ నేరాలకు ఫుల్‌స్టాప్

**-ఫోన్ నెంబర్, వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దు**
**-సైబర్ మోసాల పట్ల విస్తృత ప్రచారం కల్పించాలి**
**-అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సాంకేతికత అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సైబర్ క్రైమ్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ నందు అధికారులు, సిబ్బందికి సైబర్ క్రైమ్ నియంత్రణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరగకుండా ఉండేందుకు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.పెరుగుతున్న సాంకేతికతతో నేరాల ప్రవృత్తి మారుతుందని, ప్రతి ఒక్కరికి సాంకేతికత అందుబాటులోకి రావడం వల్ల కొంత మంది వాటిని దుర్వినియోగం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఫోన్ వాడకంలో మనం అప్రమత్తంగా ఉండాలని, బహుమతులు గెలిచారు, రుణం మంజూరైంది. డిస్కౌంట్, వ్యాపారాల రిటర్న్, ప్లాట్‌ల విక్రయం మొదలగు వైవిధ్యమైన కారణాలతో పంపే ఎటువంటి లింకులను క్లిక్ చేయవద్దని కలెక్టర్ సూచించారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామంటూ కాల్ చేసే మోసగాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో వ్యక్తిగత వివరాలు, ఓటిపి తెలియజేయరాదన్నారు. సైబర్ నేరాల్లో అధికంగా బాగా చదువుకున్న వారు చిక్కుకుంటున్నారని, ఆన్‌లైన్ గేమింగ్‌లో చాలా మంది డబ్బులు పెట్టి మోసపోతున్నారని కలెక్టర్ తెలిపారు. షాపింగ్ చేసే సమయంలో మన ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని కలెక్టర్ సూచించారు. మన ఫోన్ బ్యాంకులాగా మారిపోయిందని, నేటి సమాజంలో అధికంగా బ్యాంకుకు వెళ్లే అవసరం ఉండటం లేదని ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు ఫోన్‌లో ఉన్నప్పుడు మనం అప్రమత్తంగా ఉండాలని అనవసరంగా ఫోన్ వివరాలు ఇవ్వవద్దన్నారు. ముఖ్యమైన పాస్‌వర్డ్‌లను రెగ్యులర్‌గా మారుస్తుండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, చుట్టు పక్కల ప్రజలకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉద్యోగులతో కలెక్టర్ సైబర్ క్రైమ్ నియంత్రణకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ అడిషనల్ ఎస్‌పి జి. భిక్షంరెడ్డి, డిఎస్‌పి సిహెచ్‌ఆర్‌వి ఫణీందర్, సిఐ కె. నరేష్, డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్‌లోని వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేజర్ల గ్రామ పాలనలో కొత్త అధ్యాయం

**-రేజర్ల గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్**
**-అమ్మ సేవకే అంకితమైన భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆశయం**





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** రేజర్ల గ్రామంలో ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో బీమిరెడ్డి సుబ్బారెడ్డి కీలక పాత్ర పోషించారు. అమ్మను సర్పంచిగా నిలబెట్టాలన్న ఆశయంతో ముందుకు సాగిన ఆయన, గ్రామాభివృద్ధి, ప్రజాసేవనే ప్రధాన లక్ష్యంగా పనిచేశారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న బీమిరెడ్డి సుబ్బారెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ ల సహాయ, సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపి, ఈ నెల 17న జరిగిన ఎన్నికల్లో తన అమ్మను అఖండ మెజార్టీతో సర్పంచిగా గెలిపించుకోవడంలో విజయవంతమయ్యారు. ఈ విజయం ఆయనకు మాత్రమే కాకుండా గ్రామ ప్రజలకు కూడా విశేష ఆనందాన్ని కలిగించింది.నాడు కుటుంబ బాధ్యతలను అమ్మ ఒంటరిగా నిర్వర్తించగా, నేడు అమ్మకు అండగా నిలిచి ఆమెను సర్పంచిగా చేసి ఆశీస్సులు పొందినట్టు ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, రాష్ట్ర నాయకుడు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌ల సహకారంతో రేజర్ల గ్రామ సర్పంచ్ పదవికి అమ్మను బరిలోకి దించి, సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యుల స్థానాల్లో కూడా విజయాన్ని సాధించి క్లీన్ స్వీప్ నమోదు చేశారు.అమ్మ కోసం తనయుడు చూపిన నిబద్ధత, పోరాట పటిమను గుర్తించిన గ్రామస్థులు బీమిరెడ్డి సుబ్బారెడ్డిని అభినందిస్తూ ప్రశంసలు వ్యక్తం చేశారు.

# బేతుపల్లి పంచాయతీలో దొడ్డా రాజేంద్రప్రసాద్ ఘన విజయం

**12 వార్డుల్లో ఘన విజయం**
**క్లీన్ స్వీప్‌తో రికార్డు సృష్టించిన స్వతంత్ర్య అభ్యర్థి**





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికలు రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారాయి. ఈనెల 17న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర్య సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు) అఖండ మెజారిటీతో ఘన విజయం సాధించి, ప్రత్యర్థులను సింగిల్ డిజిట్‌కే పరిమితం చేయడం ద్వారా రికార్డు సృష్టించారు. ప్రజల అపూర్వ మద్దతుతో క్లీన్ స్వీప్ సాధించి, గెలుపంటే ఇదేనని చాటిచెప్పారు.స్వతంత్ర్య అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన దొడ్డా రాజేంద్రప్రసాద్, అధికార పార్టీ కాకపోయినా ధైర్యంగా పోటీ చేసి తన ప్యానల్‌ను గెలిపించడంలో విజయం సాధించారు. మండలంలోని 17 పంచాయతీ ఎన్నికలు ఒక ఎత్తయితే, బేతుపల్లి పంచాయతీ ఎన్నికలు మరో ఎత్తుగా నిలిచాయని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. రాజకీయ ఉద్దండులు, మండల స్థాయి నేతలు, అధికార యంత్రాంగం ఒక వైపు ఉన్నప్పటికీ, సామాన్యుడిలా బరిలో నిలిచి చరిత్ర సృష్టించడం విశేషంగా నిలిచింది.మొత్తం 12 మంది వార్డు సభ్యులను అఖండ మెజారిటీతో గెలిపించుకోవడమే కాకుండా, తాను కూడా సుమారు 1100 ఓట్ల పైన భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. ప్రజలతో కలిసి మమేకమై తిరుగుతూ, పేదల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచిన దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు)ను బేతుపల్లి ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారనే విషయాన్ని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టంగా చూపించాయని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు) సాధించిన ఈ విజయం స్థానిక రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా ఉందని, 'హ్యాట్రాఫ్ అమ్ములు' అంటూ ప్రజలు, రాజకీయ వర్గాలు అభినందనలు తెలియజేస్తున్నారు.

# ఎమ్మెల్యే రూల్స్‌ను ఆసరాగా

**బెల్ట్ షాపుల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు**
**మధ్యాహ్నం ఒంటి గంటకు ముందే జోరుగా అమ్మకాలు**
**బెల్ట్ షాపులను నియంత్రించడంలో అధికారులు విఫలం**



**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడు మండలంలో బెల్ట్ షాపులను నియంత్రించడంలో అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు.నివాస గృహాలు, చిన్న,చిన్న కిరాణా షాపుల్లోనూ కావలసినంత మద్యం దొరుకుతోంది. ఎప్పుడంటే అప్పుడు ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ వైన్ షాపుల మాదిరి ఇళ్లలోనే లభ్యం అవుతోంది. మునుగోడు ఎమ్మెల్యే రూల్ తో ఊరు బయట వైన్ షాపులు నెలకొల్పడంతో కిలో మీటర్ల మేర దూరంలోని వైన్ షాపులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఐదో,పదో ఎక్కువిస్తే మద్యం దొరుకుతోంది. ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 30 చొప్పున బెల్టు షాపులు చొప్పున మద్యం కొనుగోలు చేస్తున్నారు.అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్ షాపుల నిర్వా హకులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.వైన్‌షాపుల నుంచి ఎమ్మార్పీ ధరలకు కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.20 నుంచి 50 అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు.పల్లెలు,పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి.

అక్రమంగా సిట్టింగ్‌లు ఏర్పాటు...

బెల్టు షాపుల్లో సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నా పట్టించుకొనేవారు లేరు. ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందుబాబులకు అందజేస్తున్నారు.

నిద్రావస్థలో అబ్కారీశాఖ విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అబ్కారీశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించు కోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా బెల్టు షాపుల్లో కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది.వైన్ షాపులు, బెల్టు షాపుల నుంచి మామూళ్లు అందుకుంటున్న అబ్కారీశాఖ అధికారులు మద్యం మత్తులో జోగుతున్నారనే బహిరంగ ప్రచారం జరుగుతోంది.ఉన్నతాధికారులు చొరవ తీసుకొని బెల్ట్ షాపులను అరికట్టడంతోపాటు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం..

**ప్రజాపక్షం/యాదాద్రి :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ హనుమంత రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండలంలోని 20 గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన కాంగ్రెస్‌సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గౌరవ సభ్యులకు మోటకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజులు హృదయ పూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అదిష్టానానికి వ్యతిరేకంగా పనిచేశారనే నెపంతో తేర్యాల పంజాల బాలరాజు, ఇరుకుల సునీత, వాకిటి విమల, భూరెడ్డి సుదాకర్ రెడ్డి, చందెపల్లి బోట్ల నర్సింగ్ రావు, నాంచారిపేట పైల్ల విఠల్ రెడ్డిలను పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు వ్యతిరేకంగా పని చేసినందున పార్టీ నుండి బహిష్కరణ చేస్తున్నట్లు మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రసిడెంట్ బాస్కరుని రఘునాథ రాజులు విలేకరుల సమావేశంలో ప్రకటించారు



# షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలి



**-అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి సమీక్షించారు. ఖిల్లా రోప్‌వే, సింథటిక్ ట్రాక్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, శిల్పారామం, క్రికెట్ స్టేడియం, యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్, సమీకృత మార్కెట్, మంచుకొండలో ఎత్తిపోతల పథకం, హరిత హోటల్, టిటిడి దేవాలయం, స్వామి నారాయణ గురుకుల స్కూల్, సీతారామ ఎత్తిపోతల పథకం, వెలుగుమట్ల అర్బన్ పార్కు పనులపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత అనుభవాలకు భిన్నంగా ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మ్యానువల్‌గా చేసే అభివృద్ధి పనులను నరేగా క్రింద బుక్ చేయాలన్నారు. పచ్చదనం పెంచేందుకు గ్రామాల్లో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలన్నారు. అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి పారుదల ప్రాజెక్టు పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద మార్చి నాటికి 29 చెరువులు నింపే పనులు పూర్తి కావాలన్నారు. రెండవ విడత క్రింద మరో 17 చెరువులు నింపే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, ఖమ్మం కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రం సింగ్, డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులు, ఆదివాసీలను నిర్లక్ష్యం చేస్తున్న పాలకులు



**- ఎపిలో కలిపిన ఐదు పంచాయతీలను తెలంగాణకు ఇవ్వాలి**
**- రామాలయ అభివృద్ధికి రేవంత్ ఇచ్చిన మాట నిలుపుకోవాలి**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గిరిజనులు, ఆదివాసీలను పాలకులు ప్రక్కన పడేశారని,వారిని మభ్యపెట్టి రేవంత్ రెడ్డి, భట్టి, సీతక్క అధికారంలోనికి వచ్చారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఆమె శుక్రవారం భద్రాచలంలో పర్యటించారు. ముందుగా శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తెలంగాణ టూరిజంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం గిరిజనాభివృద్ధి కోసం ఏ మేరకు ఖర్చు చేశారో స్వేత పత్రం విడుదల చేయాలన్నారు. గడిచిన ముప్పై ఏళ్లుగా గిరిజన కార్పోరేషన్లో నియామకాలే లేవని మండిపడ్డారు. రోడ్డున పడ్డ గొత్తికోయలు, గిరిజనులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని లేదంటే రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కొత్తగూడెంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కోసం కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రాలో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయితీలను తిరిగి తెలంగాణాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందు కోసం కేంద్రంలోని బిజేపి, ఏపిలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సహకరించాలని కోరారు. బొగ్గు గనులను ప్రైవేటు పరం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల కోసం జాగృతి నిరంతర పోరాటాలు చేస్తుందని చెప్పారు. భద్రాచలం రామాలయాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, అభివృద్ధి నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జానంబాటలో భాగంగా ఇప్పటి వరకు 13 జిల్లాలో పర్యటన సాగిందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 14వ జిల్లా అన్నారు.

# నేటి నుండి భద్రాచలంలో ముక్కోటి అద్యయనోత్సవాలు



**- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయాధికారులు**
**- 29న తెప్పోత్సవం 30న ఉత్తర ద్వార దర్శనం**
**- భక్తులకు సకల సౌకర్యాలు**

**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీ సీతారామ చంద్రస్వామివారి ఆలయంలో నేటి నుండి ముక్కోటి అధ్యాయనోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం ఆలయాధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. 2026 జనవరి 12వరకు అధ్యానోత్సవాలు, 16న విశ్వరూప సేవ జరగనుంది. ఈనెల 20 నుండి 29 వరకు పగల్‌పత్తు, 30 నుండి జనవరి 12 వరకు రావత్తు ఉత్సవాలు జరగనున్నాయి. అదే విధంగా 29వ గోదావరి తీరంలో స్వామివారి విహారం జరగనుంది. దీనిని తెప్పోత్సవం అంటారు. ఇందు కోసం హంస వాహనాన్ని సిద్ధ ంచేస్తున్నారు. అదే విధంగా 30వ తేదిన స్వామివారు ఉత్తర ద్వారం నుండి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ముక్కోటి దేవతలు ఒక్కటై ఉత్తర ద్వారంలో ఈనెల 30న స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. దూర ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తుల కోసం అలయం తరుపున ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారు ఈ నెల 20న మత్స్యావతారం, 21న కూర్మావతారం, 22న వరహావతారం, 23న నర్సింహావతారం, 24న వామనావతారం, 25న పరుశురామావతం, 26 శ్రీరామావతారం, 27న బలరామావతారం, 28న శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ముక్కోటి అధ్యాయనోత్సవాల్లో భాగంగా భక్తుల కోసం సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు.

# ఏజెన్సీ వైద్య సేవలు స్ఫూర్తిదాయకం

**- వైద్యులకు మంత్రి దామోదర ప్రశంసలు**
**- సచివాలయానికి పిలిచి అభినందించిన వైనం**



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం వైద్యం రోగులకు అందిస్తున్న తీరు ప్రశంసనీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. భద్రాచలం ఏజెన్సీలోని ఆస్పత్రి సిబ్బందితో పాటు డిసిహెచ్ఎస్ డా. రవిబాబును హైదరాబాద్ సచివాలయంలోని తన ఛాంబర్‌కు పిలిపించుకున్న ఆయన టివివిపి ఆస్పత్రుల సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రశంసించి ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిష్టియానాతో కలిసి జ్ఞాపికను అందించారు. అంకిత భావంతో పనిచేసే వైద్యులను రోగులు చిరకాలం గుర్తుంచుకుంటారని చెప్పారు.ఏజెన్సీలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ప్రైవేటు ఆస్పత్రులకు ధీటుగా వైద్య సేవలు అందించడం గమనార్హం అన్నారు.

# యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన




**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని నేలపట్ల, మరిపెరిక సింగారం గ్రామాలలో రైతులకు యూరియా బుకింగ్ యాప్ గురించి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి అవగాహణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం నుండి అన్ని ఎరువుల దుకాణాలలో యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు జరుగుతాయని, రైతులు ఆండ్రాయిడ్ మొబైల్‌లో గూగుల్ ప్లే స్టోర్‌లో యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని, మండలంలో యూరియా అందుబాటులో ఉన్న దుకాణాల ద్వారా బుక్ చేసుకుని యూరియా కొనుగోలు చేసుకోవాలని సూచించారు. వారు వేసిన పంటను బట్టి ఎకరాకు సరిపడ మొతాదు ద్వారా యూరియా అందించబడుతుందని, ఐదు ఎకరాల లోపు రైతులకు రెండు దఫాలలో యూరియా అందించబడుతుందని, 5 నుండి 20 ఎకరాలలో రైతులకు మూడు దఫాలలో, 20 ఎకరాల పైబడిన రైతులకు నాలుగు దఫాలలో యూరియా అందించబడుతుందని, ప్రతి దఫాకు 15 రోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు. ఏదైన కారణం వల్ల రైతులు ఏరియా బుక్ చేసుకున్న 24 గంటల్లోపు యూరియా తీసుకొనట్లయితే వారి బుకింగ్ క్యాన్సిల్ అవుతుందని, మరల వారు 24గంటల తర్వాత తిరిగి బుక్ చేసుకోవాలని సూచించారు. యాప్ వినియోగ విషయంలో రైతులు ఎటువంటి ఇబ్బంది పడనవసరం లేదని, వ్యవసాయ శాఖ, అనుబంధ శాల అధికారులు అందుబాటులో ఉండి రైతులకు యూరియా బుకింగ్‌లో సహాయపడతారని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ, సాయిరాం, వంశీ, నవీన్, రవికుమార్, రవీందర్ సౌమ్య, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమాన్ని మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు నాయకన్ గూడెం, కిష్టాపురం, పాలేరు, చేగొమ్మ, జీళ్ళచెరువు, పోచారం గ్రామాలలో నిర్వహించారు.

# ఎఫ్‌టిఎల్ పరిధిలోని ఆక్రమణలు తొలగింపు



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఖమ్మం నగరంలోని 14వ డివిజన్ గొల్లగూడెంలోని పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణలను అధికారులు తొలగించారు. శుక్రవారం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు జేసిబిలతో అక్రమంగా ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మించిన రేకుల షెడ్లను తొలగించారు. తొలగింపు సందర్భంగా కొంత మంది అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో జాయింట్ సర్వే నిర్వహించి చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణల తొలగింపుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కేవలం ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్న వాటిని మాత్రమే తొలగించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయకృష్ణ, జిపివో హుస్సేన్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కాపా ఆదినారాయణకు సన్మానం



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** వి.వెంకటాయపాలెం సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన కాపా ఆదినారాయణను సన్మానించారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు కుతుంబాక సీతారాం స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో సర్పంచ్ కాపా ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుతుంబాక సీతారాం శ్రీలక్ష్మి దంపతులు కాపా ఆదినారాయణను సన్మానించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దాలని కోరారు.

# హోటళ్లలో మున్సిపల్ అధికారుల తనిఖీలు

**-పాటించకపోతే చర్యలు తప్పవు : కమిషనర్ గురులింగం**




**ప్రజాపక్షం/వైరా:** ఖమ్మం జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారిల ఆదేశానుసారం శుక్రవారం పురపాలక సంఘ పరిధిలోని పలు హోటల్‌లు, రెస్టారెంట్‌లలో కమీషనర్ గురులింగం ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. యజమానులకు హోటల్‌లు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యమైన మెటీరియల్స్ వాడమని సూచనలు ఇవ్వడం జరిగింది. ప్లాస్టిక్ కవర్లు వాడిన, ఆహార పదార్థాలు నాణ్యత పాటించని వారికి జరిమానా విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ జి.వీరన్న, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వెంకట్రావు, మున్సిపాల్ సిబ్బంది నాగరాజు, గోపాలరావు, ప్రేమ్ పాల్గొన్నారు.